


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153
# వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
నిజమైన వార్తలు • నిష్పక్షపాత విశ్లేషణ • ప్రజల పక్షాన అక్షరం

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 14 | ఆదివారం 14 జూన్, 2026 | పేజీలు : 8 | వెల : 2/-



## హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు షాక్..

- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు రూ.50 వేల జరిమానా
- కోర్టు ఉత్తర్వులను ధిక్కరించినందుకు హైకోర్టు ఆగ్రహం
- యూసఫ్‌గూడ భూవివాదంలో యథాతథస్థితి ఉల్లంఘన
- జరిమానా చెల్లించాకే కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

వార్త సాక్ష్యం : భూవివాదానికి సంబంధించిన కేసులో కోర్టు ఉత్తర్వులను ధిక్కరించినందుకు 'హైడ్రా' కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయనకు రూ.50 వేల జరిమానా విధిస్తూ జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ శుక్రవారం కీలక ఉత్తర్వులు జారీ చేశా రు. కోర్టు ధిక్కరణ కింద ఈ చర్యలు తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ -2లో

# ప్రజల కోసం ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంది

రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి 2 వేల 216 కోట్ల రూపాయలతో చర్యలు తీసుకుంటున్నామని, సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,రాబోవు గోదావరి పుష్కరాలలో పుష్కర ఘాట్ల నిర్మాణం, అవసరమైన వసతుల కొరకు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు.





వార్త సాక్ష్యం :ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తు ందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మంచిర ర్యాల జిల్లాలోని దండేపల్లి మండల ంలోని గూడెంలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ పునరు ద్ధరణ పనులను రాష్ట్ర ఐ.టి, ఎలక్ట్రానిక్స్, కమ్యూని కేషన్స్, పరిశ్ర ఓమల శాఖ మం త్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర షెడ్యూల్ తెగలు, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మం త్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, శాసన మండలి సభ్యులు 2లో

**మంచిర్యాలలో సింగరేణి కారుణ్య నియామకాలు.. 335 మందికి ఆర్డర్లు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి** 2



## వీబీజీ రాంజీ స్కీంపై కేంద్రానికి వ్యతిరేకంగా లేఖ రాస్తాం

**కేబినెట్‌లో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం..**

**60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదు..**

వివరాలు 2లో



## కోవర్ట్‌ల సంగతి తేలుస్తాం

**వ్యవహారాన్ని రేవంత్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు: మహేశ్ గౌడ్**

- మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ
- ఆమెకు సంబంధించిన వివరాలను లీక్ చేసిన తెలంగాణ కాంగ్రెస్ నేత
- అంతర్గత విచారణ ప్రారంభమైందన్న మహేశ్ గౌడ్

## ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్.. ఇలా చెక్ చేసుకోండి!



- ఆర్జీయూకేటీ ఆరేళ్ల బీటెక్ కోర్సు ప్రవేశాల ఫలితాలు విడుదల
- 2026-27 విద్యా సంవత్సరానికి 4,040 మంది విద్యార్థుల ఎంపిక
- ఎంపికైన వారిలో 96.7% మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే
- గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యమన్న విద్యాశాఖ మంత్రి లోకేశ్

# భారీ వర్ష సూచన

"కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో హై అలర్ట్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి






వార్త సాక్ష్యం : రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే -మిగతా2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాంగ్మూలం నమోదు**



- తుమ్మల నివాసానికి వెళ్లి వాంగ్మూలాన్ని నమోదు చేసిన సిట్
- తుమ్మల ఫోన్ ట్యాప్ అయినట్టు ప్రాథమిక విచారణలో గుర్తింపు
- తుమ్మల ఫోన్ కాల్స్, లొకేషన్ డేటా వివరాలు సేకరించిన సిట్

వార్త సాక్ష్యం :తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈరోజు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన వాంగ్మూలాన్ని అధికారికంగా నమోదు చేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యం లో సిట్ విస్తృత -మిగతా2లో

## యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా!


నెతన్యాహుతో ట్రంప్

- ఇరాన్‌తో ఒప్పందం కొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశం
- నెతన్యాహుకు ట్రంప్ ఫోన్‌లో స్పష్టమైన సందేశం
- 60 రోజుల కాల్పుల విరమణకు ప్రతిపాదనలు
- హర్మూజ్ జలసంధి పునఃప్రారంభం ప్రతిపాదన
- అణు కార్యక్రమంపై ఇరాన్‌తో మరిన్ని చర్చలు


వార్త సాక్ష్యం : ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు త్వరలోనే తెర పడే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో శాంతి ఒప్పందం -మిగతా7లో

## అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి.. హెల్త్‌కేర్‌లో ప్రెడిక్టివ్ విధానం: మంత్రి సత్యకుమార్



- అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న సత్యకుమార్
- ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని వ్యాఖ్య

## బైక్‌పై ల్యాప్‌టాప్‌తో పని



- బైక్‌పై వెళుతూ ల్యాప్‌టాప్‌లో పనిచేస్తున్న వీడియోను షేర్ చేసిన సజ్జనార్
- 'వర్క్ ఫ్రమ్ బైక్' అంటూ ప్రాణాలతో చెలగాటమాడొద్దని హెచ్చరిక
- ఏకాగ్రత తప్పితే మీకే కాదు, ఇతరులకూ ప్రమాదమని హితవు
- పొట్టకూటి కోసం చేసే పని ప్రాణాలు తీసేలా ఉండకూడదని వ్యాఖ్య

వార్త సాక్ష్యం : హైదరాబాద్ నగరంలో కొందరు యువకులు ప్రదర్శిస్తున్న అత్యుత్సాహంపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బైక్ నడుపుతూనే ల్యాప్‌టాప్‌లో ఆఫీస్ పనులు చేస్తూ, ప్రాణాలను పణంగా పెడుతున్న ఓ యువకుడి తీరును ఆయన సోషల్ మీడియా వేదికగా తప్పుబట్టారు. ఇందుకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ, సదరు యువకుడి నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ఆ వీడియోలో ఒక వ్యక్తి బైక్ నడుపుతూనే -మిగతా7లో



VARTHAA SAKSHAMU వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
ఆదివారం 14 జూన్, 2026

## కోవర్ట్‌ల సంగతి తేలుస్తాం..

-మొదటిపేజీ తరువాయి:మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. మీనాక్షిపై ఒక కేసు ఉన్నట్టు తెలంగాణ కాంగ్రెస్ నేతే లీక్ ఇచ్చాడని బీజేపీ నేత ఒకరు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం, రాష్ట్ర నాయకత్వం అత్యంత సీరియస్‌గా తీసుకున్నట్లు వెల్లడించారు. నామినేషన్ తిరస్కరణకు దారితీసిన పరిస్థితులు ఏమిటి, ఎక్కడ పొరపాటు జరిగింది, దీనికి బాధ్యులు ఎవరు అనే విషయాలపై ఇప్పటికే అంతర్గత విచారణ ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఎక్కడ లోపం జరిగిందో, ఎవరి పాత్ర ఉందో సమగ్రంగా సమీక్షిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్‌లో ఉండి ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూర్చే కోవర్ట్‌లను త్వరలోనే గుర్తిస్తామని మహేశ్ గౌడ్ హెచ్చరించారు. “లీక్ వీరులు ఎవరో, గ్రీక్ వీరులు ఎవరో త్వరలో అందరికీ తెలుస్తుంది” అని అన్నారు. నామినేషన్ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకత్వం సంకేతాలు ఇచ్చింది. అంతర్గత విచారణ వేగం పుంజుకోవడంతో లీకుల వెనుక ఉన్న అసలు వ్యక్తులు త్వరలోనే బయటపడే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

## హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు షాక్..

-మొదటిపేజీ తరువాయి: హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ మండలం, యూసఫ్‌గూడ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 45లో ఉన్న రెండెకరాల భూవివాదంపై మహ్మద్ షఫాహతుల్లా హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో న్యాయస్థానం యథాతథస్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని గతంలో ఆదేశాలు ఇచ్చింది. అయితే, ఈ ఆదేశాలను ఉల్లంఘించి అధికారులు ప్రహరీ గోడ కూల్చివేసి, కంచె ఏర్పాటు చేశారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్‌పై తాజాగా జరిగిన విచారణలో, కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి చివరి అవకాశం ఇచ్చినా ‘హైడ్రా’ స్పందించకపోవడంపై జస్టిస్ శ్రవణ్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేటస్ కోను ఉల్లంఘించడాన్ని తప్పుబడుతూ కమిషనర్‌కు జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని చీఫ్ జస్టిస్ రిలీఫ్ ఫండ్‌కు చెల్లించాలని, ఆ తర్వాతే కేసులో కౌంటర్ అఫిడవిట్‌ను స్వీకరించాలని రిజిస్ట్రీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## భారీ వర్ష సూచన..

-మొదటిపేజీ తరువాయి: వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు.

శాఖల మధ్య సమన్వయం అవసరం

ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ , హైడ్రా, విద్యుత్ శాఖ , వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ , స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

-మొదటిపేజీ తరువాయి: ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సిట్ విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపడుతోంది. ప్రాథమిక విచారణలో అప్పట్లో ఖమ్మం రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన తుమ్మల నాగేశ్వరరావు కూడా ట్యాపింగ్‌కు గురైన వారిలో ఒకరని గుర్తించినట్లు సమాచారం. కొందరు ఇంటెలిజెన్స్ అధికారులు ఆయన ఫోన్‌ను అక్రమంగా ట్యాప్ చేయడంతో పాటు, ఆయన కదలికలను ట్రాక్ చేసి వ్యక్తిగత సంభాషణలను పర్యవేక్షించినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. మంత్రి నివాసంలో జరిగిన విచారణ సందర్భంగా ఆయన ఫోన్ కాల్స్, లొకేషన్ డేటా, వ్యక్తిగత కమ్యూనికేషన్లపై జరిగిన నిఘాకు సంబంధించి సిట్ అధికారులు పలు వివరాలు సేకరించారు. బాధితుడిగా తుమ్మల ఇచ్చిన వాంగ్మూలం కేసు దర్యాప్తులో కీలక ఆధారంగా మారే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో గత ప్రభుత్వానికి చెందిన పలువురు సీనియర్ అధికారులు న్యాయపరమైన కస్టడీలో ఉన్నారు. తాజాగా మంత్రి తుమ్మల వాంగ్మూలం నమోదు కావడంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సిట్ దర్యాప్తు వేగవంతం కావడంతో రానున్న రోజుల్లో మరికొంతమంది రాజకీయ నాయకులు, అధికారులకు నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

## ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్.. ఇలా చెక్ చేసుకోండి!

ఆంధ్రప్రదేశ్‌లోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో ప్రవేశాలకు సంబంధించిన ఫలితాలు విడుదలయ్యాయి. 202627 విద్యా సంవత్సరానికి గానూ ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశాల కోసం ప్రొవిజనల్ సెలెక్షన్ జాబితాను ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం విశేషం. ఈ ఏడాది మొత్తం 44,104 దరఖాస్తులు రాగా, వారిలో 4,040 మంది విద్యార్థులను తాత్కాలికంగా ఎంపిక చేసినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. నూజివీడు, ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ), ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో ఈ ప్రవేశాలు కల్పించనున్నారు. ఎంపికైన వారిలో 96.7 శాతం మంది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులే ఉండటం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించాలన్న ఆర్జీయూకేటీ లక్ష్యం మరోసారి నెరవేరిందని లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అభ్యర్థులు తమ ఎంపిక పత్రాలను అధికారిక వెబ్‌సైట్ తీస్త్రబన్.ఱఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలుంటే, సహాయం కోసం 9552300009 అనే వాట్సాప్ హెల్ప్‌డెస్క్ నంబర్‌ను సంప్రదించవచ్చని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

# ప్రజల కోసం ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంది

-మొదటిపేజీ తరువాయి:శనివారం మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని గూడెంలో గల శ్రీ రమా సహిత సత్యనా రాయణ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులను రాష్ట్ర ఐ.టి,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర షెడ్యూల్ తెగలు, గిరిజన,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, శాసన మండలి సభ్యులు దండే విఠల్,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, భూపాలపల్లి,రామగుండం నియోజకవర్గాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,గండ్ర సత్యనారా యణ, మక్కన్ సింగ్ ఠాకూర్, మంచిర్యాల,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు ధర్ని మధుకర్, మహం కాళి స్వామి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తం గా దేవాలయాల అభివృద్ధికి 2 వేల 216 కోట్ల రూపాయ లతో చర్యలు తీసుకుంటున్నామని, సరస్వతి పుష్కరాలను విజయవం తంగా నిర్వహించడం జరిగిందని,రాబోవు గోదావరి పుష్కరాలలో పుష్కర ఘాట్ల నిర్మాణం, అవసరమైన వసతుల కొరకు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. బాసర నుండి భద్రాచలం వరకు 802 కోట్ల రూపాయలతో ఆధ్యాత్మిక కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు 70 కోట్ల రూపాయల నిధులతో గూడెం దేవాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసా గుతుందని,పిప్రి వేదికగా రాష్ట్ర ముఖ్య మంత్రి చే గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూ రు చేసి 37 రోజుల వ్యవధిలోనే పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక క్షేత్రాల పునరుద్ధరణకు భారీగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తం గా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం,వ్యవసాయ రంగ అభివృద్ధిలో భాగంగా గూడెం గుట్ట పరిధిలో 74 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు.విద్య,వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో విద్య,వైద్యం, వ్యవసాయ,ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధిలో నియోజకవర్గ శాసనసభ్యులు కృషి అభినంద నీయమని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్తులో ప్రజల కు ప్రయోజన కరంగా ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ఐ.టి.శాఖ మంత్రి మాట్లాడుతూ దేవాదాయ శాఖ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు .రాబోవు గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంద ని తెలిపారు.మంచిర్యాల శాసన సభ్యులు మాట్లాడు తూ...గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా మంచిర్యాల నియోజకవర్గంలో ఏ ఒక్క పంట ఎండిపోలేదని, ప్రకృతితో కలిసి జీవిస్తున్నామని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి, లక్షెట్టిపేట,హాజీపూర్ మండలాల తో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.అనంతరం పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 9 కోట్ల 70 లక్షల రూపాయల మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ సంఘ భవనాల నిర్మాణం,లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 2 కోట్ల 30 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో సి.సి.రోడ్డు పనులు,2 కోట్ల రూపాయలతో మురుగునీటి కాలువ నిర్మాణ పనులు, దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం పరిధిలో 58 ఓట్ల రూపాయల అంచనా నిధులతో ఆలయ పున:నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు, లక్షెట్టిపేట,దండేపల్లి మండలా లలోని మోదెల, ద్వారక,గుడిరేవు గ్రామాల సమీపంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎడమవైపున 74 కోట్ల 40 లక్షల రూపాయల అంచనా నిధులతో మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వీబీజీ రాంజీ స్కీంపై కేంద్రానికి వ్యతిరేకంగా లేఖ రాస్తాం: మంత్రి సీతక్క

-మొదటిపేజీ తరువాయి: కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, ఇతర అధికారులతో ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క ఈరోజు (శనివారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు.

**కేబినెట్‌లో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం..**

ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంభిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు కేటాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హామీ ద్వారా చేపడుతామని తెలిపారు.

**60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదు..**

పంట సీజన్‌లో ఉపాధికి 60 రోజుల బ్రేక్ ఇస్తే.. మొక్కలు నాడటం ఆగిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అది కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఇండియా క్యాంపెయిన్‌కు విరుద్ధమని అన్నారు. ఆదివాసీ, కొండ ప్రాంతాల్లో పంట సీజన్ 60 రోజులు కూడా ఉండదని చెప్పారు. ఒకసారి పనులు మొదలుపెట్టాకా.. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదని వివరించారు. ప్రస్తుత ఉపాధి హామీ విధానం నుంచి నూతన విధానంలోకి ఒక్కసారిగా మారడం కష్టమని చెప్పారు. అందుకే ఆయా రాష్ట్రాలకు కాస్త వెసులుబాటు ఇచ్చేలా నూతన చట్ట అమలును వాయిదా వేయాలని సూచించారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో వీబీజీ రాంజీని అమలు చేయాల్సి వస్తే.. ఉపాధి కూలీలకు ఏలాంటి నష్టం లేకుండా తాము చూస్తామని అన్నారు. అందుకనుగుణంగా జరిగే నష్టాన్ని రాష్ట్రం తరుపున భర్తీ చేసేందుకు ముసాయిదా రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో చర్చించిన తర్వాత నూతనపథకం అమలుపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## మంచిర్యాలలో సింగరేణి కారుణ్య నియామకాలు..

-మొదటిపేజీ తరువాయి: మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి డిపెండెంట్ కార్మికుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఇవాళ కోలాహలంగా జరిగింది. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 335 మంది డిపెండెంట్ కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటిదని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేసి, బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఉద్యోగాలు సాధించిన యువత క్రమశిక్షణతో పనిచేసి సింగరేణి పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణిని మరింత లాభాల బాటలో నడిపించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూనే, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మిక కుటుంబాల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు విఠల్), స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యేలు మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణతో పాటు సింగరేణి ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి.. హెల్త్‌కేర్‌లో ప్రెడిక్టివ్ విధానం: మంత్రి సత్యకుమార్

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తిరుపతి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం ఇదే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించారని గుర్తుచేశారు. గత రెండేళ్ల కాలంలో వైద్య ఆరోగ్య శాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు, భవిష్యత్ ప్రణాళికలను మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగి వివరాలను, వారి వైద్య చరిత్రను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఓపీ సేవల నుంచి స్పెషలిస్ట్ వైద్య సేవల వరకు అనేక సంస్కరణలు అమలు చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సాంప్రదాయ వైద్య విధానాల నుంచి ‘ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్’ విధానంలోకి అడుగుపెట్టామని మంత్రి చెప్పారు. అంటే.. వ్యాధి వచ్చాక వైద్యం చేయడం కంటే, అది రాకముందే గుర్తించేలా వ్యవస్థను మార్చామన్నారు. ప్రజల వద్దకే నేరుగా వెళ్లి 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని, దీనివల్ల వ్యాధులను ముందే గుర్తించి అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నామని వివరించారు. అలాగే టెలిమెడిసిన్ ద్వారా రోగుల సందేహాలకు నిపుణులైన వైద్యులతో సమాధానాలు ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న మెరుగైన సేవల వల్ల ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం, సంతృప్తి పెరిగాయని.. అందుకే ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని సత్యకుమార్ అన్నారు. తమ ప్రభుత్వ పనితీరుకు ఆసుపత్రుల్లోని గణాంకాలే నిదర్శనమని చెప్పారు. ‘స్వర్ణాంధ్ర-2047’ లక్ష్య సాధనలో ‘ఆరోగ్యాంధ్రప్రదేశ్’ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని చెబుతూ.. ఈ మార్పునకు సహకరించిన వైద్య సిబ్బందికి, అధికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

## గోసంరక్షణ సమాజ శ్రేయస్సుకు, ధర్మ పరిరక్షణకు పునాది

- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.
- వై. కానాపూర్ లో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



కర్నూలు జూన్ 13 వార్త సాక్ష్యం

భారతీయ సంస్కృతిలో గో సంరక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, ఆర్థిక, వ్యవసాయ, ఆధ్యాత్మిక జీవన విధానాలకు ఆధారంగా భావించ బడుతున్న గోసంరక్షణ ద్వారా వ్యవసాయం బలోపేతమవడ మేకాకుండా, ప్రకృతి సమతుల్యత పరిరక్షించ బడుతుందని అందువల్ల గోసంరక్షణ కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు, సమాజ శ్రేయస్సుకు మరియు ధర్మ పరిరక్షణకు పునాదిఅని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. శనివారం తిరుమల తిరుపతి దేవస్థానశీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గూడూరు మండలం, వై. కానాపూర్ గ్రామంలోని శివాలయంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులు దమాం జగదీశ్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పూజారి మద్దిలేటి, యు. ఈరన్న, యు. చిన్నరాముడు, చదువులన్న, జయరాములు, రామాంజనేయులు తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ మార్పు బాలకృష్ణమ్మ ఆశయాలను కొనసాగిస్తాం: ఏపీటీఎఫ్



ఆత్మకూరు జూన్ 13 వార్త సాక్ష్యం

ఏ పి టి ఎఫ్ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు మార్పు బాలకృష్ణమ్మ జయంతి సందర్భంగా శనివారం ఆత్మకూరు డివిజన్ ఏ పి టి ఎఫ్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించి మండల పరిధిలోని కరివేన గ్రామంలో అనాధ వృద్ధ ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు అనంతరం ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. ఎస్. ఉమ్మర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం విద్యారంగా ప్రగతి కోసం ఎన్నో పోరాటశీ చేసివాటి ఫలితమే ఉపాధ్యాయులు పొందుతున్న ఆ ప్రయత్నం యాంత్రిక పదోన్నతి , రీ గ్రూపింగ్ స్కేల్, 010 పద్దు కింద జీతాలు అందుతున్నాయని అన్నారు . మార్పు బాలకృష్ణ ఉపాధ్యాయ ఉద్యమానికి కాకుండా శాసనమండలిలో రైతాంగ సమస్యల పై పోరాటాలు చేసిన మహనీయుడు, ఉద్యమాల కోసం జైలు జీవితం కూడా అనుభవించిన త్యాగశీలిగా నిలిచారని చెప్పారు. ఉపాధ్యాయులుగా మనము వారి ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతర పోరాటాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ను అగ్రగామిగా నిలబెట్టడానికి పాటుపడే విధంగా ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ నాయకులు పి. అబ్దుల్ వహీద్,టి.కె. సుబ్రహ్మణ్యం, కె. శ్రీనివాసులు, . ఇక్బాల్ బాషా విధుభూషణ్, గురు స్వామి, శివశంకర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బైర్లూటి గిరిజన ఆశ్రమ పాఠశాలలో మలేరియా డెంగ్యూ వ్యాధుల పై పిచికారి

ఆత్మకూరు జూన్ 13 వార్త సాక్ష్యం



ఆరోగ్యశాఖ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు ఆదేశాలతో శనివారం మండల పరిధిలోని బైర్లూటి గిరిజన ఆశ్రమ పాఠశాలలో బైర్లూటి ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో మలేరియా డెంగ్యూ వ్యాధుల నుండి విద్యార్థుల రక్షణ చర్యలు చేపట్టేందుకు ఆరోగ్యశాఖ ముందస్తు ఏసీఎం 5% పిచికారి చేయడం జరిగిందని అన్నారు కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బైర్లూటి పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పర్యవేక్షించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, విద్యార్థులకు జ్వరం సోకిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రక్త పరీక్షలు చేయించి, వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకురాలు సమీరా తబసుమ్, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్ విశ్వనాథ్ పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఎరువుల ధరలు తగ్గించాలి: సిపిఎం

ఆత్మకూరు జూన్ 13 వార్త సాక్ష్యం




కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్, గ్యాస్,ఎరువులు, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఎరువులు నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని పట్టణంలో ప్రచార యాత్ర కొనసాగించడం జరిగింది. ఈ ప్రచార యాత్ర ఆర్టీసీ బస్టాండ్ ముందర ప్రారంభమై గౌడ్ సెంటర్ రఘునాథ్ సెంటర్ మీదుగా నంద్యాల టర్నింగ్ వరకు జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధర లీటర్కు 8 రూపాయలు వంట గ్యాస్ పై 29 రూపాయలు ఎరువుల బస్తాపై 150 నుండి 600 వరకు పెంచి ప్రజానీకం వాడే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడానికి కారణం అయిందని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముగిసిన వెంటనే ప్రధాని మోడీ అన్ని ధరలు పెంచి ప్రజలందరినీ మోసం చేస్తున్నారని. సబ్సిడీ ఎరువుల బాధ్యతనుండి క్రమంగా తప్పించుకునేందుకు కొత్తగా యాప్ ద్వారా ఎరువుల పంపిణీ విధానం తీసుకొస్తున్నారని దీనివల్ల చాలామంది రైతులకు కౌలు రైతులకు చెల్లు లేని వారికి ఎరువులు దొరకకుండా పోయే పరిస్థితి వస్తుందని అన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలోని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించకపోవడం పెరిగిన ఎరువుల ధరలపై మాట్లాడకపోవడం తూచా తప్పకుండా నిర్ణయాలు అమలు జరపడం చూస్తుంటే కేంద్రం రాష్ట్రం రెండు కలిపి రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తున్నాయని ప్రజల ఐక్యమత్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలకు వ్యతిరేకంగా పోరాటాల సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎం ఆర్ నాయక్, ఎన్ స్వాములు, మహబూబ్ బాషా డి. రామ్ నాయక్,వీరన్న, దినేష్, ఏ. కిరణ్,సుబ్బయ్య, గణపతి, సామేలు, సత్యనారాయణ, నూర్ అహ్మద్, సాయి, తేజ, శంకర్,అక్మ ల్,చిన్న తదితరులు పాల్గొన్నారు.ఖ

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన

- ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఎంతో ఉపయోగం
- రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలి
- శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 13 వార్త సాక్ష్యం



శనివారం పట్టణంలో శ్రీశైలం నియోజకవర్గం స్థాయి తెలుగుదేశం పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లతో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై (ఎస్.ఐ.ఆర్) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని టిడిపి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది చాలా పవిత్రమైందని, ప్రతి ఒక్కరికి ఓటు హక్కును రాజ్యాంగం కల్పించింద ని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సార్ పై ముస్లిం లలో కొందరికి అనుమానాలు ఉన్నాయని ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే సూచించారు. అలాగే గత వైసిపి ప్రభుత్వం లో చాలా దొంగ ఓట్లు ఎక్కించారని వాటిపై కూడా నిగ పెట్టాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కుటుంబాల కు సంబంధించి ఏ ఒక్కరి ఓటు మిస్ కాకుండా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, మండల టిడిపి పార్టీ సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, టిడిపి మైనార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు పటాన్ నాగూర్ ఖాన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా పై సవాల్ విసిరిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా...!

- దమ్మున్న రాజకీయాలు చేయడం చేతకాదు
- నియోజకవర్గ అభివృద్ధి పై చర్చకు సిద్ధమా
- ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పినా పార్టీ నేతల్లో మార్పు లేదు
- నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓర్వలేక బురద చల్లే రాజకీయాలు మానుకో
- శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 13 వార్త సాక్ష్యం




అభివృద్ధిపై చర్చకు సిద్ధమే లేదా గొడవ కైనా సిద్ధమే అంటూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డికు శనివారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఘాటుగా సవాల్ విసిరారు. పట్టణంలో ఎస్ ఐ ఆర్ పై టీడీపీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వైసీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు వైసిపి ప్రభుత్వం లాగా భయపెట్టి బ్లాక్ ఫెయిల్ చేసి రాజీలు చేయించమని చట్ట ప్రకారం ఎలక్షన్లు జరుగుతాయని ప్రజలు ఎవరు అభివృద్ధి చేసి ఉంటే వారికి పట్టం కడతారని తెలిపారు. అప్పుడప్పుడు నియోజకవర్గానికి వచ్చే శిల్ప ఇష్టం వచ్చినట్లు మాట్లాడిపోతే ఊరికే ఉండే పరిస్థితి లేదన్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడడం కాదు నియోజకవర్గంలో ఎవరి హయంలో ఎంత అభివృద్ధి జరిగిందో చర్చకు వచ్చిన సిద్ధమేనని, లేదా గొడవలకు దిగాలన్న సిద్ధమేనని నీవే ఏదో ఒకటి తేల్చుకో అంటూ బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి సవాల్ విసిరారు. అభివృద్ధి పై నీ కిష్టం వచ్చిన మీడియాలో చర్చకు పిలిస్తే నేను వస్తానని అన్నారు. అలా కాదని వ్యక్తిగత దూషణలకు దిగితే సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఎవరు చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు నా కుటుంబ రాజకీయ చరిత్ర తెలుసుకొని నువ్వు మాట్లాడితే బావుంటుందని విమర్శించారు లేదా నేను గొడవ కైనా సిద్ధమే అంటూ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట తీరుపై ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారుఖ

# కొండలు వదలండి.. గ్రామాలలో జీవనం సాగించండి

- కొత్తపల్లె డిప్యూటీ తాసిల్దార్ కే. అరుణ పిలుపు

కొత్తపల్లి జూన్ 13 వార్త సాక్ష్యం



నందికొట్కూరు నియోజకవర్గం లోని కొత్తపల్లి మండల పరిధిలో మాడుగుల చెంచుగూడెంలో శనివారం కొత్తపల్లి డిప్యూటీ తాసిల్దార్ కే.అరుణ ఆధ్వర్యంలోచెంచు గూడెంలో పర్యటన చేసి గిరిజనులకు వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని చెంచు గిరిజన కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ కే. అరుణ మాట్లాడుతూ చెంచు గిరిజన గుడాల ప్రజలు కొండ నివాసాలను వదిలి జనజీవన స్రవంతిలో కలిసిపోయే విధంగా చెంచు గిరిజనులు జీవించాలని తెలిపారు దోమలకు నివారణ చర్యలు చేపట్టే విధంగా మానవత్వం చాటుకొని దాతగా ముందుకు వచ్చి చెంచులకు 25 కుటుంబాలకు దోమతెరలు దుప్పట్లు కుటుంబ సభ్యులతో కలిసి పంపిణీ చేయడం మంచి శుభ పరిణామం అని కొనియాడారు చెంచులందరూ కొండలు వదిలి గ్రామాలలో వచ్చి దినదిన అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు గ్రామాలు లెగిస్తే కుటుంబ పరిసరాలు తోటి కుటుంబంలో ఉన్న వారి ప్రవర్తన చూసి ఎందరో మారిపోతారని తమ కష్టం చేసిన పని వృద్ధాకాదని ఆమె వివరించారు అలాగే తమ పిల్లలను కూడా పనికి కాదు బడికి పంపాలి. పిల్లలు చదువుకుంటే మీ భవిష్యత్తు బంగారు బాటలో నడిపించొచ్చని ఆమె తెలిపారు ప్రతి ఒక్కరి కుటుంబంలో ప్రతి పిల్లవాణ్ణి బడికి పంపించిన రోజే మీ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ఆమె వివరించారు కొండల్లో ఉండే జీవిస్తే ఏమి ఉపయోగం లేదు ఏదైనా అనారోగ్యంగా ఉంటే కనీసం డాక్టర్ల వసతులు లేక అక్కడే నలిగిపోయి ప్రాణాలు పోగొట్టుకున్న వారు ఎందరో ఉన్నారని అలాంటి పరిస్థితి ఎవరికి రాకూడదని ప్రతి ఒక్కరు కొండలు వద్దు గ్రామాల్లో నివసించడం మంచిదని ఆమె పేర్కొన్నారు సహాయం చేసిన వారు ఒక్కరోజు చేస్తారు తప్ప మీ పరిస్థితులు మారో అదే ప్రతి ఒక్కరు చదువుకోవడం పిల్లలు చదివించడం కష్టపడి పని చేస్తే మీరు ఒక గుర్తింపు గల ప్రజలుగా మారుతారని ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో ఎర్రమటం ఇన్చార్జి విఆర్ఓ సుబ్బయ్య సీనియర్ రిపోర్టర్ కే. రాంభూపాల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత పల్లె ప్రజలకు 104 అంబులెన్స్ వైద్య సేవలు

**- హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి , ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ గూడెం రవికుమార్.**

**జూపాడు బంగ్లా జూన్ 12 వార్త సాక్ష్యం**

జూపాడు బంగ్లా మండల ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి డాక్టర్ . గంగాధర్ ఆధ్వర్యంలో తంగేడంచ గ్రామంలో శనివారం 104 సంచార వైద్య చికిత్స సేవలను గ్రామ ప్రజలకు అందించారు వైద్య సిబ్బంది చేస్తున్న సేవలపై ప్రజలకు మీడియా ద్వారా తెలియజేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జూపాడుబంగ్లా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామీణ పల్లె ప్రజలకు ఆధునిక వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు 104 సంచార వైద్య వాహనాలను భారీ స్థాయిలో సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు గ్రామాల్లో మంచానికే పరిమితమైన వృద్ధులు దివ్యాంగులతో పాటు అనారోగ్య బాధితులకు 104 వాహనాల సంచార వైద్య సేవలు వరంగా మారాయని తెలిపారు అవస్థలు పడుతూ ఎటు వెళ్లాల్సిన అవసరం లేకుండా వీటి ద్వారా సొంత ఊరిలోనే మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని సూచించారు . రక్తపోటు , మధుమేహం ఈసీజీ లాంటి పరీక్షలు పక్షపాతం లాంటి దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారికి గర్భిణులకు 104సేవలు ఎంతో మేలు చేపడుతుందని చెప్పారు గర్భిణులకు ఉచితంగా పరీక్షలు బీపీ, హిమోగ్లోబిన్ లాంటి పరీక్షలు నిర్వహించి. కాల్షియం ఐరన్ మాత్రం ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు ఈ వైద్య సేవలను మన గ్రామీణ ప్రాంతాల ప్రజలు అందుబాటులో అందరూ సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియజేశారు

**104 సంచార చికిత్స వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి**

**నంద్యాల జిల్లా 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ అధికారి గూడెం.రవికుమార్...**

గ్రామీణ ప్రాంత ప్రజలకు 104 సేవలను ప్రభుత్వం అన్ని రకాల వైద్య సేవలను ప్రజలు అందుబాటులో తీసుకువచ్చి సంజీవని తో మీ ఇంటి వద్దకే అత్యాధునిక వైద్యం అందుతుంది అన్నారు. మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని సంపూర్ణ ఆరోగ్యం తో ఉన్నవారే నిజమైన ధనవంతులనీ వేల కోట్లు ఉన్న



, ప్యాలెస్ లు ఉన్న మనిషి ఆరోగ్యంగా లేకపోతే వ్యర్థమని ఆరోగ్యవంతులైన సంపన్న దేశాన్ని గ్రామీణ ప్రాంత ల, ప్రజలకు వైద్య సేవలను పూర్తి స్థాయిలో వైద్యం అందించేందుకు సంజీవని పనిచేస్తుందని వివరించారు

**104 వాహనాలు గ్రామాల్లో ప్రజలకు ఉదయం 9నుండి సాయంత్రం 4గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి**

104 వైద్యుడు తో పాటు సంబంధిత పి హెచ్ సి వైద్యులు ఏఎన్ఎం ఆశా వర్కర్ అందుబాటులో నడవలేని వారికి సహాయం అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మంచానికే పరిమితమైన వృద్ధులు దివ్యాంగులు ఇతర రోగులకు ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ 104 డేటా ఎంట్రీ ఆపరేటర్ ప్రతి రోగి వివరాలు ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డులో పొందపరుస్తూ . రోగికి మెరుగైన వైద్య సేవలు అవసరం ఐతే పి హెచ్ సి ,సి హెచ్ సి జిల్లా ఆసుపత్రులకు పంపించడం జరుగుతుందని చెప్పారు సంబంధిత రోగిని ఆసుపత్రిని తరలించే బాధ్యత స్థానిక హెల్త్ సెంటర్లు ఏఎన్ఎం లు బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరు ఈ వైద్య సేవలను ఉపయోగించుకోవాలని. గూడెం రవికుమార్ గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో తంగేడంచ సచివాలయం హెల్త్ సెక్రటరీ వేల్పుల. శ్వేత. ఆశా కార్యకర్తలు రాములమ్మ, శ్యామలమ్మ, 104 సిబ్బంది సి . శ్రీకాంత్ డీఈవో, అంబులెన్స్ పైలెట్.. మధుసూదన్ హరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కొట్టాల చెరువులో చెంచు గిరిజన మహిళ వివాహానికి అటవీశాఖ అధికారులు ఆర్థిక సహాయం.

**- ఐదు వేలు నగదు 50 కేజీల బియ్యం ప్యాకెట్ పంపిణి.**

**ఆత్మకూరు జూన్ 13 వార్త సాక్ష్యం**



చెంచు గిరిజన గుడాలలో అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మానవత్వం ఉందని మరోసారి నిరూపించుకున్నారు. ఆర్థిక స్థోమత లేక వివాహ వేడుకల కోసం దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న చెంచు గిరిజన మహిళ వివాహానికి మేమున్నామంటూ అటవీశాఖ ఉద్యోగులు ముందుకు వచ్చారు. శనివారం మండల పరిధిలోని కొట్టాల చెరువు చెంచు గూడెంలో నిరుపేద కుటుంబానికి చెందిన వివాహ వేడుకలకు ఆత్మకూరు అటవీ డివిజన్ లో నాగులూటి రేంజ్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఇందిరేశ్వరం ఎఫ్ఎస్ఓ మహబూబ్ బాషా వివాహ వివాహ వేడుకల ఖర్చుకు ఐదువేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందించారు. అదే శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగి నాగమణి మానవత్వం చాటుకుని 50 కేజీల బియ్యం ప్యాకెట్ ను పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబంలో నలుగుతున్న పేదలకు సహాయం అందిస్తే సమాజంలో ఆ వ్యక్తులకు ప్రత్యేక గౌరవం దక్కుతుందని తెలిపారు. మానవ దృక్పథంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబంలో జరుగుతున్న చెంచు గిరిజన మహిళ వివాహానికి ప్రోత్సాహం అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఎఫ్ ఎస్ ఓ డి.మహబూబ్ బాషా నాగమణిలు మీడియా ద్వారా పిలుపునిచ్చారు.

## ట్రిపుల్ ఐటీకి దళిత ఆణిముత్యాలు

**- అమలాపురం గ్రామ విద్యార్థుల ఘన విజయం**

**- తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చిన అన్నదమ్ములు**

**- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు భాష పోగుల దరగయ్య హర్షం**

**ఆత్మకూరు జూన్ 13 వార్త సాక్ష్యం**



రాష్ట్ర ప్రభుత్వం త్రిబుల్ ఐటీ అభ్యర్థుల జాబితాను విడుదల జాబితాలో శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని అమలాపురం గ్రామానికి చెందిన ట్రిపుల్ ఐటీ జాబితాలో ఓపెన్ కేటగిరి లో గుణశేఖర్, రాజశేఖర్ల కు ట్రిపుల్ ఐటీ అవకాశం రావడం తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గ్రామస్థుల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎంఎస్పి నంద్యాల జిల్లా అధ్యక్షుడు భాష పోగుల దర్గయ్య మాట్లాడుతూ మాదిగ జాతిలో కష్టపడి చదివి రిజర్వేషన్లు మందకృష్ణ మాదిగ అందించిన ఫలాలను సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు నా తమ్ముడు కష్టపడి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నా తమ్ముడు కష్టానికి ఫలితం దక్కుతుందని తెలిపారు ఇటీవల కాలంలో వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో ఇద్దరు అన్నదమ్ములు ఒకే పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించి నేడు త్రిబుల్ ఐటీ జాబితాలో నా తమ్ముడు కొడుకుల పేర్లు రావడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు చదువుతోనే జీవితాలను మార్చుకోవచ్చని మందకృష్ణ గారి పిలుపును ఆదర్శంగా తీసుకొని నా కుటుంబ సభ్యులందరికీ ఆ చదివే నా కుటుంబానికి ఎంతో అవకాశం కల్పించిందని వివరించారు.

## కలెక్టరేట్ ను అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయండి

**-యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ పూర్తి కావాలి.**

**-కలెక్టర్ చిత్రా మిశ్రా.**

**జూన్ 13 వార్త సాక్ష్యం**

నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, రోడ్లు-భవనాల శాఖ అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులు పూర్తవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్



ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని హెలిప్యాడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఉండే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు సజావుగాజరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రోటోకాల్ ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్‌రెడ్డి,ఆర్అండ్‌బి శాఖ ఈఈ నరసింహాచారి, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాబోయే ఐదు రోజులు జిల్లాలో భారీ వర్షాలు

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**జూన్ 13 వార్త సాక్ష్యం :**

రాబోయే ఐదు రోజుల పాటు సూర్యాపేట జిల్లాలో వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడవచ్చని పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ఉరుములు వస్తున్నప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని సూచించారు. శిథిలావస్థ ఇళ్లలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని వీలైతే పక్కా భవనాలలో ఆశ్రయం పొందాలని తెలిపారు. వర్షం పడే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో అందు బాటులో ఉంటూ పరిస్థితిని సమీక్షించా లని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



## 1.43 కోట్ల రూపాయలతో నిర్మించిన మావల పి ఎచ్ సీ భవనం ప్రారంభించిన

**-మంత్రి జూపల్లి కృష్ణారావు**

**జూన్ 13 వార్త సాక్ష్యం :**



1.43 కోట్ల రూపాయలతో నిర్మించిన మావల పి ఎచ్ సీ భవనం ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం మావల మండల కేంద్రం బట్టిసావర్గాం గ్రామంలో 1.43 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్,స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా లతో కలిసి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాధన,స్థానిక ప్రజాప్రతినిధులు,వైద్య శాఖ సిబ్బంది,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల బాధితులకు ఇకనైనా న్యాయం చేయాలి

**-తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

**ధర్మఘంట న్యూస్ డెస్క్:**



నేరెళ్ల బాధితులకు ఇకనైనా న్యాయం జరిగేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో నేరెళ్ల బాధితులు కల్వకుంట్ల కవితతో సమావేశమయ్యారు. సిరిసిల్ల జిల్లాలోని మానేరు నది నుంచి ఇసుక అక్రమ రావాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన తమపై అప్పటి ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును బాధితులు వివరించారు. నేతల పరామర్శలే తప్ప తమకు న్యాయం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కవిత స్పందిస్తూ నేషనల్ ఎస్సీ కమిషన్, తెలంగాణ ఎస్సీ కమిషన్ నేరెళ్ల ఘటనపై విచారణ జరిపి రూపొందించిన నివేదికలు వెలుగు చూసేలా తాము ఒత్తిడి తీసుకువస్తామన్నారు. నేరెళ్ల బాధితులను రాజకీయ అవసరాల కోసం ఉపయోగించుకున్న కాంగ్రెస్, బీజేపీలు వారికి న్యాయం చేయడానికి మాత్రం అందుకు రాలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచిన తర్వాత కూడా నేరెళ్ల బాధితులకు న్యాయం జరగకపోవడం అత్యంత విచారకరమన్నారు. అడ్వొకేట్ జనరల్ ప్రత్యేక చొరవ తీసుకుని నేరెళ్ల బాధితుల పక్షాన గట్టి వాదనలు వినిపించి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నేరెళ్ల బాధితులు కోల హరీశ్, పెంట బానయ్య వారి కుటుంబ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**-టీఆర్ఎస్ కు నేరెళ్ల బాధితుడి విరాళం**

తెలంగాణ రక్షణ సేన పార్టీకి నేరెళ్ల బాధితుడు పెంట బానయ్య విరాళం ఇచ్చారు. శనివారం పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల కవితకు రూ.10 వేల విరాళం అందజేశారు. తమ పక్షాన గొంతు విప్పి న్యాయం చేయాలని కల్వకుంట్ల కవిత కోరుతున్నారు.. ఆమె స్థాపించిన టీఆర్ఎస్ పార్టీకి తన వంతు సాయంగా విరాళం అందజేశానని చెప్పారు.

## మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యలపై సీపీఎం నాయకుల ఆందోళన

**వైద్య సదుపాయాల కల్పన, డాక్టర్ల నియామకాలు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్**

**జూన్ 13 వార్త సాక్ష్యం:-**

మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిని సీపీఎం నాయకులు శనివారం సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏ. అశోక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం వల్లే రోగుల సంఖ్య తగ్గుతోందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అవసరమైన సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. బదిలీ అయిన వైద్యుల స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టకపోవడం వల్ల వైద్య సేవలు దెబ్బతింటున్నాయని, ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో భయాందోళనలు నెలకొనే పరిస్థితిని ప్రభుత్వం సృష్టిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆరోపించారు. సీపీఎం మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ, ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల నూతన భవన పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పనులు ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్ బిల్లులను చెల్లించి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, ఆస్పత్రిలో పోస్టుమార్టం సదుపాయం లేకపోవడంతో ప్రజలు గాంధీ ఆస్పత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కొత్త భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అవసరమైన అన్ని వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ వైద్యరంగాన్ని బలహీనపర్చే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, తగిన నిధులు, పరికరాలు, సిబ్బందిని అందించకుండా నిర్లక్ష్యం చేస్తోందని సీపీఎం నాయకులు మండిపడ్డారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్ మండల నాయకులు రమేష్, నర్సింగ్‌రావు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్త సాక్ష్యం తెలుగు దినపత్రిక

ఆదివారం 14 జూన్, 2026

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

జూన్ 13 వార్త సాక్ష్యం

మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరంవారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచే యాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచిం



చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,



శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో నిర్వహించిన బీఎల్ఏ ల శిక్షణ శిబిరంలో పాల్గొన్న

-సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్ చార్జ్, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి , పలువురు ప్రముఖులు..



జూన్ 13 వార్త సాక్ష్యం

వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో ఉన్న సాగి రామకృష్ణ కమిటీ హాల్‌లో సికింద్రాబాద్ డీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్ ) పై బూత్ లెవల్ ఏజెంట్ల (బిఎల్ ఏ ) అవగాహన మరియు శిక్షణ శిబిరం కార్యక్రమానికి సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్ చార్జ్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి , జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సవంత్ , మహ్మద్ అజహరుద్దీన్ , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్ , శిక్షణ కార్యక్రమ నిర్వాహకురాలు ధనలక్ష్మి , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి , ఎమ్మెల్యే నవీన్ యాదవ్ , ప్రముఖులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి బిఎల్ ఏ లే వెన్నెముక అని, పార్టీ బలోపేతం మరియు ఓటర్ల జాబితా పరిరక్షణలో వారి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి బిఎల్ ఏ క్రియాశీలకంగా పనిచేస్తూ ఓటర్ల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 12 డివిజన్ల పరిధిలో ప్రజలకు మరింత చేరువయ్యేలా 25 బీఎల్ ఏ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యాలయాలు ఓటర్లకు అవసరమైన సేవలు, మార్గదర్శకత్వం అందించే కేంద్రాలుగా పనిచేస్తాయని పేర్కొన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో కోట్లాది మంది ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన సంఘటనలను ప్రస్తావిస్తూ, ప్రజల్లో ఓటు హక్కు పై చైతన్యం నింపేలా, ప్రజాస్వామ్య వ్యవస్థపై సరైన అవగాహన కల్పించేలా బీఎల్ఏలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బి.ఎల్.ఎ లతోనే కాంగ్రెస్ పటిష్టత

-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న



జూన్ 13 వార్త సాక్ష్యం

మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : కాంగ్రెస్ పార్టీని పటిష్టంగా మార్చగలిగే బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లపైనే ఉందని భద్రాచలం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరులో నిర్వహించిన బి.ఎల్.ఎ కార్యకర్తల శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి తోటా దేవి ప్రసన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ బి.ఎల్.ఎ అంటే పార్టీకి దిక్సూచి వంటి వారు. ప్రతి బూత్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేసే సైనికులు మీరే. ఓటర్ల జాబితా నుండి పోలింగ్ రోజు విధుల వరకు మీ పాత్ర కీలకం. కాంగ్రెస్ పటిష్టత అంటే బి.ఎల్.ఎ ల పటిష్టతే” అని అన్నారు. ‘ప్రతి బూత్‌లో కనీసం 5 మంది క్రియాశీలక కార్యకర్తలు ఉండాలి. 18సం నిండినకొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడపకు చేర్చే బాధ్యత మీదే” అని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, డిసిసి జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, మైబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ నరసారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వై శ్రీనివాస్ రెడ్డి, డిసిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మందా హనుమంతు, జిల్లా కార్యదర్శి నూకల రంగారావు, కార్యవర్గ సభ్యులు నరహరి, బట్టు మురళి మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో బి.ఎల్.ఎ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమంలో పాల్గొన్న నాయకుల కలయిక ఎంతో ఉద్యమ స్ఫూర్తి





-ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకులు కాచం సత్యనారాయణగుప్త

-ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకుల భేటీ!

జూన్ 13 వార్త సాక్ష్యం

ఉద్యమంలో పాల్గొన్న నాయకుల కలయిక ఎంతో ఆనందదాయకమని డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్తా అన్నారు. ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ మళ్లీ ఉద్యమించే సమయం ఆసన్న మైందని అనిపిస్తుంది అన్నారు. ఆంధ్ర పెత్తందారి రాజకీయ నాయకులు మళ్లీ తెలంగాణ ను ఆంధ్రాలో కలపాలనే దురుద్దేశంతో ఉన్నట్టు కనపడుతున్న సమయంలో నాటి ఉద్యమ నాయకులందరూ మళ్లీ ఏకతాటిపై సమిష్టి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న నాయకుల కుగుర్తింపు కార్డులను అందజేశారు. ఈనాటి సమావేశంలో పాల్గొన్న ముఖ్య నేతలు తెలంగాణ బ్రాహ్మణ సంఘం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనరసింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాణాల శ్యాంసుందర్రావు, రాష్ట్ర కోశాధికారి ఊరే ప్రసాదరావు, ప్రచార కార్యదర్శి గూడ జయరాం, అక్కినేపల్లి వెంకటేశ్వరరావు ఈసీ మెంబర్ చకిలం నరసింహారావు తదితర నాయకులకు కాచం సత్యనారాయణ చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేయడం జరిగింది.

# ధర్మపురి పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్

జూన్ 13 వార్త సాక్ష్యం:

జిల్లాలో పోలీసింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ధర్మపురి పోలీస్ స్టేషన్‌తో పాటు ధర్మపురి సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, సిబ్బంది పనితీరుతదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని , సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను,పరిశీలించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సి.ఐ కి సూచించారు. కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామశీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే నేరాల నియంత్రణలో విజిబుల్ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రతి కానిస్టేబుల్ తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి,ప్రజలతో మమేకమై



శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న సమయంలో తప్పనిసరిగా లాఠీ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో ఎస్పీ వెంట డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐలు మహేష్, రవీందర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాసశివరాత్రి సందర్భంగా పెద్దమ్మగుడిలో రుద్రహోమం





జూన్ 13 వార్త సాక్ష్యం

మాసశివరాత్రిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నా ధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి శ్రీమతి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు “రుద్రహోమం” ఈ రోజు ఉదయం ఆలయ ఆవరణలోని యాగశాలలో నిర్వహించ బడినది. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవమూర్తులను దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి మండపారాధన, గణపతి పూజలు తదితర పూజలు జరిపి అనంతరం రుద్రహోమం నిర్వహించి చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిం చబడినది. ఇట్టి రుద్రహోమంలోఏడుగురు (7) దంపతులు పాల్గొన్నారు. అనంతరం రుద్రహోమంలో పాల్గొన్న దంపతులకు అర్చకులు ఆశీర్వచనంతో పాటు శేషవస్త్రప్రసాదము అందచే శారు. “శనిత్రయోద శిసం దర్భంగా ఆలయంలో శనిశ్వరునికి తైలాభిషేకం”శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు శనిత్రయోదశి సందర్భంగా శనిశ్వరునికి తైలాభిషేకం, ఇతర పూజా కార్యక్రమాల ను దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు అర్చకులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. పైకార్యక్రమములు దేవస్థానంలో నిర్వహించబడినవని దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఒక ప్రకటనలో తెలియచేశారు.

# వసతి గృహాలు, విద్యా సంస్థల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

జూన్ 13 వార్త సాక్ష్యం

జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యాశాఖ ఆధ్వర్యంలోని వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనితీరుపై అదనపు కలెక్టర్ వి.భుజంగరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన, ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు నాణ్యతతో కూడిన విద్యను అభ్యసించేలా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని వసతి గృహాలు, పాఠశాలలు, కళాశాలలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించడంతో పాటు ఆహార పదార్థాల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. ప్రతి పాఠశాల, వసతి గృహంలో డైట్ మెనూ పట్టికను విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ కమిటీలు చురుకుగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి విద్యా సంస్థలో స్వచ్ఛమైన, రక్షిత తాగునీటి సరఫరా ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్య రక్షణ విషయంలో రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విద్యా బోధన జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో వంద శాతం విద్యార్థుల నమోదు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. విద్యార్థులను సొంత పిల్లలుగా భావిస్తూ, వారి భద్రత, ఆరోగ్యం, సంక్షేమం, అభ్యున్నతి కోసం అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ఆంగ్ల భాషలో విద్యార్థులు ప్రావీణ్యం సాధించేలా చూడాలన్నారు. బాలికల వసతి గృహాలు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు అవసరం ఉన్నట్లయితే, ఈ నెల 20వ తేదీ లోపు వివరాలు సమర్పించాలని, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.



విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, విద్యా సంస్థల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా ప్రభుత్వ విద్యా సంస్థలలో పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ఎవరినీ ఇబ్బంది పెట్టాలన్నది తమ అభిమతం కాదని, అయితే విద్యార్థుల భద్రత, సంక్షేమం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం బాధ్యులను ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, నిర్వహణాపరమైన లోపాలు దృష్టికి వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, డీ.ఎస్.సీ.డీ.ఓ రజిత, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, ఆర్.సీ.ఓ కు, సంబంధిత సంక్షేమ శాఖల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, విద్యాశాఖ అధికారులు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, స్పెషలాఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై వైరా పోలీసుల ఉక్కుపాదం






-వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ఇసుక మాఫియాపై కఠిన చర్యలు..
-అక్రమార్కులపై హిస్టరీ షీట్లు తెరిచేందుకు చర్యలు చెపట్టిన..
-వైరా ఏసీపీ సారంగపాణి

జూన్ 13 వార్త సాక్ష్యం

వైరా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోవైరా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ. ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి చెందిన సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తరలిస్తూ. ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తూ.. వ్యవస్థీకృత కార్యకలాపాలను కొనసాగిస్తున్న ఇసుక మాఫియాపై వైరా పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు. వైరా పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం దొనబండ రీచ్ నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, మైనింగ్ పర్మిట్లు, ట్రాన్స్‌పోర్ట్ చలానాలు, ఈ-వే బిల్లులు లేకుండా సుమారు 25 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ఖమ్మంకు చెందిన చల్లమల్ల వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు చల్లమల్ల సుమంత్ కుమార్, అలాగే లారీ డ్రైవర్ కొండేటి ఉపేందర్లను అరెస్టు చేశారు. ఇసుక రవాణాకు ఉపయోగించిన అశోక్ లేలాండ్ లారీ, ఎస్కార్ట్ వాహనంగా వినియోగించిన మహీంద్రా థార్ కారు, విక్రయాల కోసం ఉపయోగిస్తున్న టిప్పర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితులు ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ ధరకు ఇసుకను కొనుగోలు చేసి, ఖమ్మం మరియు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయించి అక్రమ లాభాలు పొందుతున్నట్లు అంగీకరించారు. ఈ సందర్భంగా నిందితుల నేర చరిత్రను పరిశీలించగా, చల్లమల్ల సుమంత్ కుమార్‌పై మొత్తం 12 క్రిమినల్ కేసులు నమోదై ఉండగా, వాటిలో పలు కేసుల్లో శిక్షలు కూడా విధించబడ్డాయి. అదేవిధంగా, చల్లమల్ల వెంకటేశ్వరరావుపై ప్రస్తుతం నమోదైన ఈ కేసుతో కలిపి మొత్తం 4 కేసులు నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. గతంలో కూడా అక్రమ ఇసుక రవాణా, దొంగతనం, మోసం వంటి నేరాల్లో వీరు ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. అలవాటుగా నేరాలకు పాల్పడుతున్న ఇటువంటి వ్యక్తులపై హిస్టరీ షీట్లు ప్రారంభించడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, అవసరమైతే రౌడీ షీట్లు తెరవడం వంటి కఠిన చర్యలు చేపట్టబడతాయి.

-వైరా పోలీసుల కఠిన హెచ్చరిక

అక్రమ ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, కొనుగోలు లేదా విక్రయాలలో పాల్గొనే వ్యక్తులు, వాహన యజమానులు, డ్రైవర్లు, సహకరించే మధ్యవర్తులు ఎవరైనా సరే చట్టం ముందు తప్పించుకోలేరు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే, పర్యావరణాన్ని దెబ్బతీసే ఇటువంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, వాహనాలను స్వాధీనం చేసుకోవడం, హిస్టరీ షీట్లు తెరవడం, పునరావృత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం వంటి చర్యలు కచ్చితంగా అమలు చేయబడతాయి. ప్రజలు కూడా అక్రమ ఇసుక రవాణా లేదా వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి చట్ట పరిరక్షణలో భాగస్వాములు కావాలని వైరా పోలీసులు విజ్ఞప్తి చేశారు. అక్రమ ఇసుక మాఫియాకు వైరా పోలీసుల స్పష్టమైన హెచ్చరిక -- చట్టాన్ని ధిక్కరించే వారికి కఠిన శిక్షలు తప్పవు. అక్రమ ఇసుక రవాణా ఏ రూపంలోనైనా సహించబడదు ని ఏసీపి సారంగపాణి తెలిపారు . ఈ కార్యక్రమంలో వైరా సీఐ వెంకటప్రసాద్, ఎస్సైలు పుష్పల రామారావు, పవన్ కుమార్, సూరజ్, నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించిన

-ఎంపీ. మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి

జూన్ 13 వార్త సాక్ష్యం

ఖమ్మంలో ఇటీవల 12 ఏళ్ల బాలికపై జరిగిన దుర్ఘటన నేపథ్యంలో శనివారం నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న బాలికను రేణుక చౌదరి. ఎంపీ. మాజీ కేంద్ర మంత్రి పరామర్శించారు. బాలిక కాళ్లు చేతులు తీవ్ర గాయాలు కావడంతో వైద్యులు శాస్త్ర చికిత్స నిర్వహిస్తున్న డాక్టర్ల బృందంతో మాట్లాడి పాప ఆరోగ్యం గురించి అన్ని వివరాలు తెలుసుకొని పాపతో మాట్లాడి నెమ్మదిగా కోలు కుంటున్నప్పటికీ పూర్తిగా సాధారణ స్థితికి రావడానికి మరి కొంత సమయం పట్టే అవకాశం ఉందని అన్నారు. ఆ చిన్నారిని చూసినంత సేపు నా మనసు కలిసి వేసింది. ప్రస్తుతం పాప భయాందోళనకు గురవుతుందని సాధ్యమైనంత వరకు ఆమెకు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. ఇలాంటి దురదృష్టం సంఘటన జరగటం చాలా బాధాకరం తప్పు చేసిన వాడిని కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని.ఆ పాపకు న్యాయం జరగాలని. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

-జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు..
-జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్‌వోలు..
-ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలి..
-జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి
-మీడియా ప్రతినిధులతో ముఖా ముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్..



జూన్ 13 వార్త సాక్ష్యం

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజురై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయగా జిల్లాలో సుమారు 80 శాతం ఓటర్లు లింక్ అయ్యారని తెలిపారు. ఈ మ్యాపింగ్‌లో సుమారు 30 శాతం అనామలీలు గుర్తించబడగా, వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తామని చెప్పారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని పక్షంలో ఓటరు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని, అందు వల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీఎల్‌వోకు ఫారం అందించాలని కోరారు.ఇంటి పేర్లు, తండ్రి-కొడుకు పేర్లలో పోలికలు, వయస్సు వ్యత్యాసాలు తక్కువగా ఉండటం, ఇతర వివరాల్లో తేడాలు వంటి కారణాలతో, పేర్లలో లోపాలు ఉన్నా, ఇంటి పేరు మారినా, వ్యక్తిగత వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నా అనామలీలుగా నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనామలీల జాబితాను తీసుకొని సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన పత్రాలు స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరచాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు.మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఎన్నికల సంఘం ఆమోదించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. అన్‌మ్యాప్డ్ ఓటర్ల ప్రస్తుత నివాస స్థితి, గ్రామంలో ఉన్నారా లేదా, జీవించి ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. 1987 జూలై 1కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడం భారతదేశ బలమన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు.ఈ సందర్భంగా రైతు అంశాలపై స్పందిస్తూ, ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని కొంత మేర తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలువల టెయిల్ ఎండ్ ప్రాంతాలు, బోర్‌వెల్ ఆధారిత గ్రామాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మీడియా ద్వారా ఇట్టి అంశాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా

-మొదటి పేజీ తరువాయి: ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు త్వరలోనే తెరపడే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కేవలం మరికొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశముందని ఆయనకు తెలిపినట్లు యాక్సియోస్ కథనం వెల్లడించింది. “ఇది మంచి ఒప్పందం.. యుద్ధాన్ని ముగించే సమయం వచ్చేసింది” అని నెతన్యాహుకు ట్రంప్ చెప్పినట్లు సమాచారం. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని ఇరు దేశాల అధికారులు చెబుతున్నారు. గతంలో ఇరాన్‌లో పాలన మార్పే లక్ష్యమని వాదించిన నెతన్యాహు.. ఇప్పుడు ట్రంప్ ముందుకు తీసుకెళుతున్న ఒప్పందాన్ని అడ్డుకోలేమనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇజ్రాయెల్ ఆందోళనలను ఒప్పందంలో పరిగణనలోకి తీసుకుంటారని ట్రంప్‌పై తనకు నమ్మకం ఉందని ఆయన చెప్పినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ప్రతిపాదిత ఒప్పందంపై ఇజ్రాయెల్ పూర్తిగా సంతృప్తిగా లేదని సమాచారం. ఆంక్షల సడలింపుతో ఇరాన్ చమురు విక్రయాలు పెంచుకొని ఆర్థికంగా బలపడొచ్చని, అదే సమయంలో అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయకపోవచ్చని ఇజ్రాయెల్ వర్గాలు భావిస్తున్నాయి. ఆ దేశ రక్షణ మంత్రి కాట్జ్ మాట్లాడుతూ.. అమెరికా తన ప్రయోజనాల దృష్ట్యా ఒప్పందం కుదుర్చుకుంటున్నప్పటికీ ఇరాన్ అణు కార్యక్రమం, క్షిపణులు, అనుబంధ తీవ్రవాద సంస్థల విషయంలో తమ భద్రతా ఆందోళనలు కాపాడాలని ఆశిస్తున్నామని చెప్పారు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం అమెరికా-ఇరాన్ మధ్య త్వరలో ఓ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరే అవకాశం ఉంది. ఇందులో 60 రోజుల కాల్పుల విరమణ, ఇరాన్‌పై ఆంక్షల సడలింపు, అణు కార్యక్రమంపై తదుపరి చర్చలకు మార్గం సుగమం చేసే అంశాలు ఉండనున్నాయి. అలాగే హర్మూజ్ జలసంధిని తిరిగి పూర్తిగా తెరవడం, ఇరాన్ పోర్టులపై అమెరికా దిగ్బంధనాన్ని ఎత్తివేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రపంచంలో తొలి ట్రిలియనీర్ మస్క్ అతడి సంపదతో ఏమేం కొనొచ్చంటే..




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరో చారిత్రాత్మక ఘనత సాధించారు. స్పేస్‌ఎక్స్ మార్కెట్ అరంగేట్రం విజయవంతం కావడంతో ఆయన వ్యక్తిగత సంపద ఒక ట్రిలియన్ డాలర్లను దాటేసింది. దీంతో ప్రపంచ చరిత్రలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్ కొత్త రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ అంచనాల ప్రకారం ఆయన నికర సంపద 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. అంటే మన కరెన్సీలో దాదాపు రూ.105 లక్షల కోట్లు. అంటే, రూ.కోటి కోట్ల పైమాటే ఒక ట్రిలియన్ డాలర్లు అంటే 1 తర్వాత 12 సున్నాలు ఉంటాయి. ఈ మొత్తాన్ని ఈ భూమి మీద ఉన్న 820 కోట్ల మందికి పంచితే.. ఒక్కొక్కరికి రూ.11 వేలకు పైనే అందుతాయి. అమెరికాలో ప్రస్తుతం ఒక ఇంటి సగటు ధర ఆధారంగా చూస్తే, 1 ట్రిలియన్ డాలర్లతో సుమారు 25 లక్షల ఇళ్లను కొనుగోలు చేయవచ్చు. ఇది అనేక దేశాల మొత్తం గృహ మార్కెట్ విలువతో సమానం. ఒక ట్రిలియన్ డాలర్లు అనేది మస్క్ స్వదేశమైన దక్షిణాఫ్రికా వార్షిక జీడీపీకి రెట్టింపు కంటే ఎక్కువ ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్ల నోట్లను ఒకదాని చివర మరొకటి కలిపి పేర్చితే అవి దాదాపు 97 మిలియన్ మైళ్ల దూరం వరకు విస్తరిస్తాయి. ఇది చంద్రుడి పైకి 200 కంటే ఎక్కువ సార్లు వెళ్లి రావడానికి పట్టే దూరానికి సమానం. ఇక, మస్క్ వ్యక్తిగత సంపద ఈ ప్రపంచంలో దాదాపు 170 దేశాల వార్షిక జీడీపీ కంటే చాలా ఎక్కువ. ప్రస్తుతం 21 దేశాల జీడీపీ మాత్రమే ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది ప్రస్తుతం ప్రపంచంలోని అగ్రశ్రేణి టెక్ బిలియనీర్లు అయిన లారీ పేజ్, సెర్గే బ్రిన్, జెఫ్ బెజోస్, లారీ ఎల్లిసన్‌ల సంపదలను కలిపినా అవి మస్క్ సంపదను అధిగమించలేవు. స్పేస్‌ఎక్స్ శుక్రవారం తన షేర్లను అమెరికాలోని నాస్‌డాక్ స్టాక్ ఎక్స్ఛేంజీలో నమోదు చేసింది. ఐపీఓ ధర 135 డాలర్లతో పోలిస్తే.. 11 శాతం ప్రీమియంతో 150 డాలర్ల వద్ద లిస్టయింది. వెంటనే షేరు 160 డాలర్ల స్థాయిని కూడా దాటింది. దీంతో మస్క్ వ్యక్తిగత సంపద భారీగా పెరిగింది.

## బైక్‌పై ల్యాప్‌టాప్‌తో పని..

-మొదటి పేజీ తరువాయి: హైదరాబాద్ నగరంలో కొందరు యువకులు ప్రదర్శిస్తున్న అత్యుత్సాహంపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బైక్ నడుపుతూనే ల్యాప్‌టాప్‌లో ఆఫీస్ పనులు చేస్తూ, ప్రాణాలను పణంగా పెడుతున్న ఓ యువకుడి తీరును ఆయన సోషల్ మీడియా వేదికగా తప్పుబట్టారు. ఇందుకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ, సదరు యువకుడి నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ఆ వీడియోలో ఒక వ్యక్తి బైక్ నడుపుతూనే ల్యాప్‌టాప్‌లో పని చేసుకోవడం కనిపిస్తోంది. దీనిపై స్పందించిన సజ్జనార్, “ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుంది. ఇంత ఆత్రుత ఎందుకు? ఆత్రం ఎక్కువైతే ప్రాణాల మీదకు వస్తుంది” అని హెచ్చరించారు. రహదారిపై ప్రయాణిస్తున్నప్పుడు ఏకాగ్రత ఒక్క క్షణం తప్పినా, అది కేవలం సదరు వ్యక్తికే కాకుండా రోడ్డుపై వెళ్లే ఇతర అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుందని ఆయన గుర్తుచేశారు. “కడుపు నింపుకోవడానికి చేసే పని, ప్రాణాలను కడతేర్చేలా ఉండకూడదు” అని ఆయన వ్యాఖ్యానించారు. రోడ్లపై ఇలాంటి బాధ్యతారాహిత్యమైన చర్యలకు స్వస్తి పలికి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవాలని సజ్జనార్ హితవు పలికారు.

## మ్యాగీ నూడుల్స్‌లో పురుగులు.. నెస్లే ఇండియా స్పందన ఏంటంటే




మ్యాగీ నూడుల్స్‌లో పురుగులు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న విమర్శలపై నెస్లే ఇండియా సంస్థ స్పందించింది. అవన్నీ నిరాధార ఆరోపణలని స్పష్టం చేసింది. మ్యాగీ ప్యాకెట్‌లో పురుగులు కనిపించాయని ఓ నెటిజన్ చేసిన పోస్ట్ వైరల్ కావడంతో ఈ అంశంపై చర్చ మొదలైంది. భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ఈ ఫిర్యాదుపై దృష్టి సారించి, సంస్థ నుంచి వివరణ కోరిందితమ ఉత్పత్తులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన ఫైలింగ్‌లో నెస్లే స్పష్టం చేసింది. మ్యాగీ నూడుల్స్‌పై ఆరోపణలు ఒక ధ్రువీకరించని సోషల్ మీడియా ఖాతా నుంచి వచ్చాయని నెస్లే ఇండియా స్పష్టం చేసింది. ఫిర్యాదు చేసిన వ్యక్తిని సంప్రదించి నమూనా పంపించాలని పలుమార్లు కోరినా ఎలాంటి స్పందనా రాలేదని తెలిపింది. దీంతో అసలు ఉత్పత్తి నమూనాను పరిశీలించే అవకాశం లభించలేదని పేర్కొంది. ఆరోపణలు వచ్చిన బ్యాచ్‌కు సంబంధించిన రిఫరెన్స్ నమూనాలను నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్‌కు పంపించినట్టు నెస్లే వెల్లడించింది . ఆ పరీక్షల్లో ఎలాంటి పురుగులు లేదా ఇతర కలుషిత పదార్థాల ఆనవాళ్లు కనిపించలేదని, ఉత్పత్తి నాణ్యతా ప్రమాణాలకు పూర్తి అనుగుణంగా ఉందని రిపోర్ట్ వచ్చినట్టు కంపెనీ పేర్కొంది. వినియోగదారుల భద్రత, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడబోమని కంపెనీ మరోసారి స్పష్టం చేసింది.

## ఎవరిపై ఓడినా పర్వాలేదు.. పాక్‌పై మాత్రం గెలవాలి: జెమీమాతో వాచ్‌మెన్




ఇంటర్నెట్ డెస్క్:
మహిళల టీ20 ప్రపంచ కప్ 2026 ఇప్పటికే మొదలైంది. ఆదివారం టీమిండియా తన తొలి మ్యాచ్‌ను బర్మింగ్‌హామ్ వేదికగా పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు భారత స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భారత్-పాక్ మ్యాచ్ అంటే అభిమానుల అంచనాలు ఎక్కువగా ఉంటాయని వెల్లడించింది. ఈ క్రమంలో తన అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌తో జరిగిన ఓ సంభాషణను గుర్తు చేసుకుంది.నేను మొదటిసారి పాక్‌తో మ్యాచ్ ఆడినప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌లో మా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాతో మాట్లాడింది. భారత్-పాక్ మ్యాచ్ అంటే బయట నుంచి ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, అభిమానుల అంచనాలు చాలా ఎక్కువగా ఉంటాయని చెప్పింది. అంతేకాకుండా మా అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ కూడా.. 'ఎవరిపైన ఓడినా పర్వాలేదు.. కానీ పాకిస్థాన్‌పై మాత్రం ఓడొద్దు. ఆ మ్యాచ్‌లో మనం తప్పకుండా గెలిచి తీరాలి' అని చెబుతుంటాడు. ఈ మ్యాచ్‌పై ప్రజలకు ఎంత ఆసక్తి ఉంటుందో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు' అని జెమీమా వెల్లడించింది.

**-అదే మా లక్ష్యం..**

'ప్రపంచ కప్ ట్రోఫీని గెలిచిన దృశ్యాన్ని మేమంతా ప్రతిరోజూ ఊహించుకుంటాం. జట్టుగా కూర్చొని ఆ విజన్‌ను మనసులో పెట్టుకుంటాం. ఒక లక్ష్యాన్ని నిరంతరం ఊహిస్తే దానివైపు ప్రయాణం మొదలవుతుందని మేము నమ్ముతాం. వన్డే ప్రపంచ కప్ సమయంలో కూడా ఇదే విధానాన్ని అనుసరించాం. అందుకే కప్ నెగ్గాం. ప్రతి మ్యాచ్‌కు వేర్వేరు ప్రణాళికలతో సిద్ధమవుతాం. ప్రాక్టీస్‌లోనే ఒత్తిడితో కూడిన పరిస్థితులను సృష్టించుకుని వాటిని ఎదుర్కొనే ప్రయత్నం చేస్తాం. మ్యాచ్‌లో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులను ముందుగానే అనుభవిస్తే అసలు పోటీలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో ఆశించిన ఫలితాలు రాకపోయినా, ఆ ఓటముల నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకున్నాం' అని జెమీమా వివరించింది.

## భారత్, అఫ్గాన్ తొలి వన్డేకు పొంచి ఉన్న వాన ముప్పు!




స్పోర్ట్స్ డెస్క్:
భారత్, అఫ్గానిస్థాన్ మధ్య మూడు వన్డేల సిరీస్ నేటి నుంచి ప్రారంభం కానుంది. శనివారం ధర్మశాల వేదికగా తొలి వన్డే జరగనుంది. ఈ మ్యాచ్ కోసం క్రికెట్ ప్రియులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చాలా కాలం తర్వాత టీమిండియా స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ బ్లూ జెర్సీలో కనిపించనున్నాడు. అయితే రోహిత్ ఆట చూద్దామనుకునే అభిమానులకు నిరాశే ఎదురయ్యేలా ఉంది. ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు తీవ్రంగా పొంచి ఉంది. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, మ్యాచ్ జరిగే సమయంలో దాదాపు 90 శాతం వర్షం పడే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉండటంతో మ్యాచ్‌కి తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం నుంచి ధర్మశాలలో వర్షం పడుతుంది. ఇవాళ ఉదయం కూడా కాసేపు చిన్నపాటి వర్షం కురిసింది. మరోసారి మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల మధ్య భారీగా వర్షం కురిసే సూచనలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు రోజుల పాటు హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు, ఉరుములు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ఇవాళ ఒకవేళ వర్షం అంతరాయం కలిగిస్తే డక్‌వర్త్ లూయిస్ పద్ధతిని అమలు చేసే అవకాశం ఉంది.

# స్పోర్ట్స్

## ఆస్ట్రేలియా ఓపెన్: సెమీస్‌లో సింధు ఓటమి




ఇంటర్నెట్ డెస్క్:
ఆస్ట్రేలియా ఓపెన్ 2026 టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు సెమీ ఫైనల్‌లోనే నిష్క్రమించింది. శనివారం జరిగిన సెమీస్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో టాప్ సీడ్, జపాన్ స్టార్ అకానె యమగుచి చేతిలో సింధు వరుస గేమ్‌ల్లో పరాజయం పాలైంది. 22-20, 21-12 తేడాతో సునాయస విజయం సాధించిన యమగుచి ఫైనల్‌కు దూసుకెళ్లింది.మ్యాచ్ ఆరంభంలో సింధు అద్భుత ఆటతో ఆకట్టుకుంది. దూకుడైన షాట్లతో ఆధిక్యంలో నిలిచిన ఆమె తొలి గేమ్‌లో యమగుచికి గట్టి పోటీ ఇచ్చింది. బ్రేక్ సమయం వరకు మ్యాచ్‌పై పట్టు సాధించినట్లు కనిపించినా.. ఆ తర్వాత క్రమంగా పట్టు కోల్పోయింది. తొలి గేమ్ చివరి దశలో సింధు 20-20తో సమం చేసి ఆశలు రేకెత్తించింది. కానీ ఆ తర్వాతి గేమ్‌లో యమగుచి రెండు పాయింట్ల తేడాతో విజయం సాధించింది. రెండో గేమ్‌లో సింధు వేగం పెంచే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. వరుస పాయింట్లతో యమగుచి భారీ ఆధిక్యం సంపాదించింది. వరుసగా 7 పాయింట్లు సాధించి 13-6 ఆధిక్యంలోకి దూసుకెళ్లిన యమగుచి.. ఆపై వెనక్కి తిరిగి చూసుకోకుండా 21-12 తేడాతో సునాయస విజయం సాధించింది. దీంతో యమగుచి వరుసగా నాలుగో టూర్ ఫైనల్‌కు అర్హత సాధించింది.

## ఓటీటీలోకి 'దృశ్యం 3'.. ఎక్కడ? ఎప్పుడు?



మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. థియేటర్లలో సక్సెస్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం జూన్ 18 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక ప్రైమ్ వీడియోలో స్ట్రీమ్ కానుంది. మే 21న విడుదలైన ఈ చిత్రం నెల రోజులు పూర్తికాకముందే డిజిటల్ ప్రేక్షకుల ముందుకు రానుంది.'దృశ్యం 3' డిజిటల్ హక్కులను నిర్మాణ సంస్థ ఆశీర్వాద్ సినిమాస్ నుంచి ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ చిత్రం మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లోనూ అందుబాటులోకి రానుంది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 200కుపైగా దేశాల్లో ఒకేసారి స్ట్రీమ్ చేయనున్నారు.దర్శకుడు జీతూ జోసెఫ్ ఈసారి కథను కొత్త కోణంలో ఆవిష్కరించారు. గత రెండు భాగాల మాదిరిగా వరుస ట్విస్టులపై కాకుండా జార్జ్‌కుట్టి పాత్ర ఎదుర్కొనే నైతిక సంఘర్షణలు, కుటుంబాన్ని కాపాడేందుకు అతడు ఎంతదూరమైనా వెళ్లే పరిస్థితులను ప్రధానంగా చూపించారు.బాక్సాఫీస్ వద్ద కూడా 'దృశ్యం 3' భారీ విజయాన్ని నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా రూ.234.97 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ చిత్రం విదేశాల్లోనే రూ.111.50 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది.

# వందే భారత్‌లో ప్రయాణం.. పాత రోజులు గుర్తుచేసుకుని ఎమోషనల్ అయిన సోనూ సూద్



ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్ ఇటీవల వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా భారతీయ రైల్వే సాధించిన ప్రగతిని ప్రశంసిస్తూ సోషల్ మీడియా వేదికగా తన అనుభవాలను పంచుకున్నారు. ప్రస్తుతం వందే భారత్ రైలులో ప్రయాణిస్తున్నానని పేర్కొన్న సోనూ సూద్, దేశంలోని రైల్వే వ్యవస్థ ఇంతగా అభివృద్ధి చెందడం గర్వకారణమని అన్నారు. రైలులోని ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన ఆహారం, సిబ్బంది ప్రవర్తన, ప్రయాణికులకు అందిస్తున్న సేవలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ ప్రయాణం తన మొదటి రైలు ప్రయాణాన్ని గుర్తు చేసిందని ఆయన చెప్పారు. నాగ్‌పూర్‌లో చదువు పూర్తి చేసిన తర్వాత నటుడు కావాలనే కలతో ముంబైకి వెళ్లిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో రైళ్లలో రిజర్వేషన్ కూడా దొరకక, పొడవాటి కంప్యూటర్ పేపర్లను మడతపెట్టి జనరల్ బోగీల్లో ప్రయాణించేవాళ్లమని తెలిపారు. రాత్రిళ్లు పడుకోవడానికి చోటు లేక రైలు టాయిలెట్‌ల దగ్గర నేలపై పేపర్లు పరుచుకుని నిద్రించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. అప్పటికీ, ఇప్పటికీ ఎంతో మార్పు వచ్చిందని, వందే భారత్ వంటి అత్యాధునిక రైళ్లను నడిపే స్థాయికి భారతీయ రైల్వే చేరుకోవడం గొప్ప విషయమని సోనూ సూద్ కొనియాడారు. సామాన్య ప్రజల ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చిన రైల్వే శాఖకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దేశ అభివృద్ధిలో రైల్వేలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# ఒకే రోజు 12 షార్ట్ ఫిల్మ్స్.. 82 ఏళ్ల అమితాబ్ స్పీడ్‌కు ఫ్యాన్స్ ఫిదా!

**-రెండు స్టిల్ ఫోటోషూట్లు కూడా ముగింపు**

**-82 ఏళ్ల వయసులోనూ అదే జోష్‌తో పని**


**-ప్రస్తుతం 'కల్కి 2898 AD' సీక్వెల్‌లో బిజీ**

అభిమానులతో అనుబంధమే తనకు ముఖ్యమన్న బిగ్‌బీవయసు కేవలం సంఖ్య మాత్రమేనని మరోసారి నిరూపించారు బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్. 82 ఏళ్ల వయసులోనూ యువ హీరోలకు ఏమాత్రం తీసిపోని ఉత్సాహంతో పనిచేస్తున్న బిగ్‌బీ.. ఒకే రోజులో 12 షార్ట్ ఫిల్మ్స్ షూటింగ్‌తో పాటు రెండు స్టిల్ ఫోటోషూట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. తన అభిమానులను 'ఎక్స్‌టెండెడ్ ఫ్యామిలీ'గా పిలిచే అమితాబ్ తన బ్లాగ్‌లో ఈ విషయాన్ని పంచుకున్నారు. "పని అంటే పనే. ఈ రోజు 12 షార్ట్ ఫిల్మ్స్ షూట్ చేశాను. రెండు స్టిల్ షూట్లు కూడా పూర్తయ్యాయి. ఇప్పుడు మీతో కనెక్ట్ అవుతున్నాను. మిగతావన్నీ కొనసాగుతూనే ఉంటాయి. కానీ ఈ అనుబంధం మాత్రం ఆగకూడదు" అంటూ రాసుకొచ్చారు. పని విషయంలో రాజీ పడకూడదని కూడా పేర్కొన్నారు. రోజూ కొత్తగా నేర్చుకుంటూ, క్రమశిక్షణతో ముందుకు సాగాలని బ్లాగ్‌లో చెప్పారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న 'కల్కి 2898 ఎాణ' సీక్వెల్‌లో అమితాబ్ బచ్చన్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటానీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇటీవల ఆయన 'వెట్టాయన్' చిత్రంలో నటించారు. టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రజినీకాంత్, ఫహద్ ఫాసిల్, రానా దగ్గుబాటి, మంజు



వారియర్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

## 'దృఢమ్' (జియో హాట్ స్టార్) మూవీ రివ్యూ!



మలయాళంలో 'షేన్ నిగమ్' కి మంచి క్రేజ్ ఉంది. ఆయన పోలీస్ ఆఫీసర్ గా నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'దృఢమ్'. జీతూ జోసెఫ్ శిష్యుడు 'మార్టిన్ జోసెఫ్' ఈ సినిమాకి దర్శకత్వం వహించాడు. జీతూ జోసెఫ్ సమర్పకుడిగా వ్యవహరించాడు. అందువలన ఈ సినిమాపై ఆయన మార్క్ కనిపిస్తుంది. మే 8వ తేదీన థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, ఈ నెల 12వ తేదీ నుంచి 'జియో హాట్ స్టార్'లో స్ట్రీమింగ్ అవుతోంది. మలయాళంతో కలుపుకుని ఐదు భాషల్లో అందుబాటులో ఉంది. విజయ్ (షేన్ నిగమ్) 'పాలక్కడ్' కి చెందిన యవకుడు.తల్లిదండ్రుల కోరిక మేరకు అతను పోలీస్ ఆఫీసర్ అవుతాడు. ఫస్టు పోస్టింగ్ పై, అడవిని అనుకుని ఉన్న ఓ విలేజ్ కి వెళతాడు. అక్కడి పోలీస్ స్టేషన్ స్టాఫ్ గా, కృష్ణన్,బాలన్, సత్యన్, ఆనంద్, విద్య, రమ్య ఉంటారు. కృష్ణన్ మాత్రం పదవీ విరమణకు దగ్గరలో ఉంటాడు. అందరూ కూడా విజయ్ ను ఎంతో ఆప్యాయంగా రిసీవ్ చేసుకుంటారు. క్వార్టర్స్ లో సరదాగా గడుపుతూ ఉంటారు. అలాంటి సమయంలోనే ఆ విలేజ్ కి సంబంధించిన ఆయా ప్రదేశాలలో ఒక్కొక్కటిగా శవాలు బయటపడుతూ ఉంటాయి. గుర్తుపట్టలేనంత దారుణమైన స్థితిలో ఆ శవాలు ఉంటాయి. అందరూ కూడా తల వెనుక భాగంలో బలమైన గాయం ఏర్పడిన కారణంగా చనిపోయారనే విషయం పోస్టు మార్టం నివేదికలో వెల్లడవుతుంది. అదే సమయంలో ఒక ఫైనాన్స్ కంపెనీ నుంచి 120 సవర్ల బంగారం .. 50 లక్షల నగదు మాయమవుతుంది.

# 'మెగా158' సెట్స్‌లో సందడి.. నటి నివేదా పేతురాజ్ కోసం కేక్ కటింగ్

చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం ఇదిమెగాస్టార్ చిరంజీవి హీరోగా, యువ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం చవీవస్త్రు158. ఈ సినిమా సెట్స్‌లో నటి నివేదా పేతురాజ్‌కు చిత్ర యూనిట్ ఒక స్పెషల్ సర్ప్రైజ్ ఇచ్చింది. నివేదా సినీ రంగంలోకి అడుగుపెట్టి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె కోసం ప్రత్యేకంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అభినందనలు తెలిపింది. ఈ వేడుకకు సంబంధించిన వీడియోను నివేదా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. అందులో ఆమె సహనటి అనస్వర రాజన్‌తో పాటు ఇతర చిత్ర బృంద సభ్యులకు కేక్ తినిపిస్తూ కనిపించారు. 'ఒరు నాల్ కూతు' అనే తమిళ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన నివేదా పేతురాజ్, దశాబ్ద కాలంగా తన కెరీర్‌లో విజయవంతంగా కొనసాగుతున్నారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని 'మెగా158' టీం ఆమెను గౌరవించడం విశేషం. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలక షెడ్యూల్ తమిళనాడులోని పొల్లాచ్చిలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ఇతర ప్రధాన తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించినట్లు దర్శకుడు బాబీ కొల్లి తెలిపారు. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో చవీవస్త్రు158పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో యువ నటి అనస్వర రాజన్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా కోసం మెగాస్టార్ చిరంజీవి జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న వీడియోను ఇటీవలే విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తుండగా, 'జైలర్', 'డాకు మహారాజ్' వంటి చిత్రాలకు పనిచేసిన విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటో గ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. కొల్ల అవినాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆంటోనీ రూబెన్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.